క్లుప్తంగా

ఉపాధ్యాయుడికి గ్రామీణ ఇన్నోవేషన్ అవార్డు


హనుమకు అవార్డు అందజేస్తున్న దృశ్యం

కొణిజర్ల: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం 'ఇంటింటా ఇన్నోవేషన్ 2025' కార్యక్రమం నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 48మంది ఉత్తమ ఇన్నోవేటర్లుగా ఎంపిక కాగా.. వారిలో కొణిజర్ల జెడ్పీ పాఠశాలకు చెందిన ఫిజిక్స్ ఉపాధ్యాయుడు బానోత్ హనుమకు అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆదివారం కొణిజర్లలో మాజీ సర్పంచ్ రామారావు, పాఠశాల హెచ్ఎం శాంతకుమారి, పంచాయతీ కార్యదర్శి రజియా, ఇన్నోవేషన్ మండల కోఆర్డినేటర్ ఉమాశంకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

ఘనంగా పునీత డాన్‌బోస్కో మహోత్సవం


మాట్లాడుతున్న ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్

తల్లాడ: మండలంలోని పినపాక డాన్‌బోస్కో విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం డాన్ బోస్కో మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు స్వాగత గీతంతో బిషప్, గురువులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్ దివ్య బలిపూజ నిర్వహించారు. ఈ సందర్భగా విద్యార్థులు ఆలపించిన గేయాలు, నృత్యాలు బైబిల్ బోధనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాన్‌బోస్కో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రదీప్ రెడ్డి, ఫాదర్ రాజేష్, రవి, జోసఫ్, రాజు, విన్సెంట్, శ్రీకాంత్, థామస్, విజయ్ పాల్గొన్నారు.

శంకుస్థాపన

కల్లూరు: కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి ఫాదర్ సురేష్ జోష్ ఆధ్వర్యంలో ఆదివారం 50 అడుగుల దివ్యకారుణ్య ఏసుక్రీస్తు స్వరూపం చర్చి ముఖద్వారం పైన ఏర్పాటు చేసేందుకు.. ఫాదర్లు సురేష్ జోష్, విజయ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, నాయకులు చందర్‌రావు, ప్రభాకర్‌రావు, రమేష్, ప్రభాకర్, పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ

మధిర: మండలంలోని మాటూరుపేటలో ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏపీలోని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి కీర్తిని ప్రపంచ నలుమూలలా వ్యాపింపచేసిన మహనీయుడు ఎన్‌టీఆర్ అని తెలిపారు. కాగా, రాబోయే రోజుల్లో తెలంగాణలోనూ టీడీపీకి మంచి రోజులు వస్తాయని చెప్పారు. జిల్లాలో టీడీపీ బలోపేతానికి ఇక్కడ నాయకులు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జయరామ్, సాంబశివరావు, రామనాథం, శేఖర్‌బాబు, రమేష్, రాజేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న లక్షలాది డప్పుల ప్రదర్శన

తల్లాడ: ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో లక్షలాది డప్పుల, వేలాది గొంతుల భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలని తల్లాడలో దివారం కళాకారులు ప్రదర్శనలిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ ఖమ్మం జిల్లా నాయకుడు వెంకటేశ్వరరావు, తల్లాడ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, నాగరాజు, రమేష్, సుధాకర్, బాబు, రవి పాల్గొన్నారు.

వైద్యశిబిరం విజయవంతం

బోనకల్: మండలంలోని రాయన్నపేట గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా ఆధ్వర్యంలో.. లయన్ ఐకేర్ హాస్పిటల్ వారు ఆదివారం నిర్వహించిన కంటి ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అవసరమున్న వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో హాస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు, వరలక్ష్మీ, డాక్టర్ రవిచంద్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ముదిగొండ: పదో తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించాలని ముదిగొండ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం శాంతి అన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఆదివారం పాఠశాలలో మాథ్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన చార్టులు, మోడల్స్‌ను ప్రదర్శించారు. అదే విధంగా బాణాపురం జెడ్పీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చందు రాష్ట్రస్థాయి క్రికెట్‌పోటీల్లో ప్రతిభ చూపడంతో ఆమెను గ్రామస్తులు పాఠశాలలో శాలువా కప్పి సన్మానించారు.

ఘనంగా గణతంత్రం


మధిర: కోర్టులో జెండాకు వందనం చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి షేక్ మీరా ఖాసీం సాహెబ్, తదితరులు


వైరా: మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జైపాల్, కమిషనర్ వేణు తదితరులు


సత్తుపల్లిటౌన్: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి, నాయకులు


సత్తుపల్లిరూరల్: 15వ బెటాలియన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కమాండెంట్ పీజేఆర్‌సీ చటర్జీ

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నియోజకవర్గాల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలతో పాటు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జాతిపిత గాంధీజీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్


ముదిగొండ: పోలీస్‌స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న సీఐ మురళి


ఎర్రుపాలెం: జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎస్ఐ వెంకటేష్


ఏన్కూరు: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ రమేష్


సత్తుపల్లిటౌన్: కోర్టులో అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్


వైరారూరల్: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ సరస్వతి, అధికారులు


బోనకల్: తహసీల్‌లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ చందర్


కారేపల్లి: సింగరేణి తహసీల్‌లో తహసీల్దార్ సంపత్‌కుమార్


కొణిజర్ల: తహసీల్‌లో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


కల్లూరురూరల్: జెండా ఆవిష్కరించిన తహసీల్దార్ సాంబశివుడు


చింతకాని: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ అనంతరాజు


తల్లాడ: తహసీల్‌లో జెండా వందనం చేస్తున్న అధికారులు


వేంసూరు: తహసీల్‌లో..


కల్లూరు: ఆర్డీఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఆర్డీఓ రాజేందర్, అధికారులు

రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు

- ఐదేళ్ల పాలన సంతృప్తినిచ్చింది
- వైరా మున్సిపల్ చైర్మన్ జైపాల్


సూతకాని జైపాల్

వైరా: మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా ఐదేళ్ల పాటు తన పదవీకాలం సంతృప్తిని ఇచ్చిందని సూతకాని జైపాల్ తెలిపారు. చైర్మన్ పదవీ కాలం ముగిసిన నేపథ్యాన ఆదివారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడారు. ఏ ప్రభుత్వం ఉన్నా ఐదేళ్లలో మున్సిపాలిటీని అభివృద్ధిని చేసేందుకు తన వంతుగా కృషి చేశానని చెప్పారు. రెండేళ్ల పాటు కరోనా మహమ్మారి, నిధుల లేమితో అభివృద్ధికి ఆటంకం ఏర్పడినా ప్రయత్నాలు ఆపలేదని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో పట్టణ ప్రగతి నిధుల ద్వారా ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. ఈనేపథ్యాన రూ.1.20కోట్లతో స్వచ్ఛ ఆటోలు 14, ట్రాక్టర్లు 7, జేసీబీ, డోజరల్ ఒక్కొక్కటి కొనుగోలు చేసి పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించామని తెలిపారు. అంతేకాక 17.50 కి.మీ. సీసీ రోడ్లు, 51.20 కి.మీ. సైడ్ డ్రెయినేజీల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. మొత్తం ఐదేళ్లలో సుమారు రూ.100 కోట్ల నిధులతో అభివద్ధి పనులు చేశామని వెల్లడించారు. ఈ సమయాన ఒడిదొడుకులు ఎదురైనా అధికారులు, వివిధ పార్టీల నాయకులు, మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు సహకరించారని, తన రాజకీయ ఎదుగుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు ఎంతగానో సహకరించారని ఆయన పేర్కొన్నారు.

వితరణల వెల్లువ..

రామకృష్ణాపురం పాఠశాలకు గేటు..


గేటును ప్రారంభిస్తున్న ఎంఈఓ శ్రీనివాసరావు

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురం ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన ముక్తవరపు వెంకటనర్సమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త కృష్ణమూర్తి వితరణ చేసిన గేటును మండల విద్యాశాఖాధికారి వీరపనేని శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు గోవిందరావు, రామారావు, కోటేశ్వరరావు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి హైస్కూల్‌కు కంప్యూటర్..


కంప్యూటర్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కారేపల్లి: కారేపల్లి హైస్కూల్ 1993 సంవత్సరానికి చెందిన పదోతరగతి విద్యార్థులు ఇటీవల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తాము చదువుకున్న పాఠశాలకు ఏదైనా ఇవ్వాలని అనుకున్న విద్యార్థులందరూ రూ.37వేలు నగదు సేకరించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి కంప్యూటర్, మోనిటర్, ప్రింటర్, సీపీయూలను అందించారు.

విద్యార్థుల అల్పాహారానికి..


నగదు అందిస్తున్న ఉపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి

వేంసూరు: మండలంలోని అడసర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల అల్పాహారానికి.. పాఠశాల ఉపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి రూ.13 వేలు నగదు అందించారు. పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తుడు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.10వేలు..

సత్తుపల్లిరూరల్: మండలంలోని కాకర్లపల్లికి చెందిన ఈడ్పుగంటి సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె కుమార్తెలు మారేశ్వరి, నాగమణి, చీకటి వీరభద్రరావులు ఆదివారం కాకర్లపల్లి హైస్కూల్‌కు రూ.10వేలు వితరణ చేశారు. ఈ నగదును ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు చేతుల మీదుగా హెచ్‌ఎం కు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్యసాయి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వైరా: వైరాలోని శాస్త్రానగర్‌లో ఉన్న శ్రీ సత్య సాయి వేద పాఠశాల ఆవరణలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయి శతజయంతి ఉత్సవాలు మూడోరోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా వేదపండితులు దేవతామూర్తుల కల్యాణ మహోత్సవం, శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించగా.. ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాలతో సత్కరించి మెమొంటో అందించారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి


అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చింతకాని: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులందరికీ అందించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు ఆదివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య, నాయకులు హనుమంతురావు, రమేష్, రత్నాకర్, శ్రీను, నర్సయ్య, సురేష్, భగవాన్, రాజేష్, గోపయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం భట్టికి వినతి

కొణిజర్ల: మండలంలోని చిన్నగోపతి, బోడియాతండా, తనికెళ్ల గ్రామాల్లోని వ్యవసాయ భూములకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా సాగునీరు అందించాలని కోరుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు.. సీపీఐ తెలంగాణ రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని చిన్న గోపతిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రారంభించడానికి వచ్చిన ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

లబ్ధిదారులకు పథకాల మంజూరు పత్రాలు పంపిణీ

చిలుకూరు గ్రామంలో..


మధిర: లబ్ధిదారురాలికి మంజూరు పత్రం అందిస్తున్న అధికారులు

మధిర: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని చిలుకూరు గ్రామంలో సంక్షేమ పథకాలకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి జానికిరామయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెవాడ గ్రామంలో..


లబ్ధిదారులకు పత్రాలు అందిస్తున్న అధికారులు

చింతకాని: మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన పత్రాలను మండల ప్రత్యేకాధికారి, జిల్లా పౌరసరఫరా శాఖాధికారి చందన్‌కుమార్ లబ్ధిదారులకు అందించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కూరపాటి అనంతరాజు, ఎంపీడీఓ రామయ్య, మండల వ్యవసాయాధికారి మానస, ఈజీఎస్ ఏపీఓ కోటయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, ఏఈఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజులదేవరపాడులో..


మంజూరు పత్రాలను అందిస్తున్న అధికారులు

ఎర్రుపాలెం: సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను రాజులదేవరపాడులోని లబ్ధిదారులకు మండల ప్రత్యేక అధికారి అలీమ్ ఆదివారం అందించారు. అనంతరం సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఈఓ శ్రీలక్ష్మి, ఈజీఎస్ ఏపీఓ నాగరాజు, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణ, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గార్లపాడు గ్రామంలో..


బోనకల్: గార్లపాడులో..

బోనకల్: పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన గార్లపాడు గ్రామంలో ఆదివారం గ్రామసభ ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల పత్రాలను మండల ప్రత్యేకాధికారి విజయ బాస్కర్‌రెడ్డి అందించారు. మండలంలోని 31మందికి రేషన్ కార్డులు, 27మందికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా, 632మందికి రైతుభరోసా, 22మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చందర్, ఎంపీడీఓ రమాదేవి, ఏఓ వినయ్‌కుమార్, ఏపీఓ కృష్ణకుమారి పాల్గొన్నారు.

రేపల్లెవాడలో..

ఏన్కూరు: మండలంలోని రేపల్లెవాడలో సంక్షేమ పథకాలను ఆదివారం అధికారులు ప్రారంభించి.. పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఏపీడీ వెంకటపతిరాజు, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ రమేష్, ఏఓ నర్సింహారావు పాల్గొన్నారు.


రేపల్లెవాడలో పత్రాలు అందిస్తున్న దృశ్యం